క్లుప్తంగా

రాష్ట్రాభివృద్ధి జగన్‌కే సాధ్యం



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉదయగిరి: రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జి.ఓబుల్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని వెంగళరావునగర్‌లో వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో వెంగళరావు నగర్, గండిపాళెం సర్పంచ్‌లు మొండ్రు తిరుపతి, గొల్లపల్లి కల్పన, ఎంపీడీఓ ఈశ్వరమ్మ, ఎంఈఓ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి అమర్‌నాథ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి ప్రధాని మోదీ కృషి

మర్రిపాడు: పేద ప్రజల అభ్యున్నతికి ప్రధాని నరేంద్రమోదీ నిరంతరం కృషి చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ సీనియర్ నేత కర్నాటి ఆంజనేయరెడ్డి అన్నారు. మండలంలోని నందవరంలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రం పేదల అభ్యున్నతే అంత్యోదయ లక్ష్యంగా పని చేస్తుందని, 2047 కల్లా పటిష్టమైన భారతదేశాన్ని చేయడం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి, చింతలపల్లి భరత్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభించిన రఘునాథ్‌రెడ్డి

సంగం: స్థానిక శివాజీ సెంటర్‌లో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ కంటాబత్తిన రఘునాథ్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం నిధులు, జెడ్పీ నిధులు కలిపి ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. స్థానిక శివాజీ సెంటర్ నుంచి ఆంజనేయస్వామి గుడి వరకు రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. ఎన్నో ఏళ్లుగా రహదారి సమస్యను గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే మంజూరు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ రామయ్య, నాయకులు జనార్దన్‌రెడ్డి, పెరుమాళ్ల రవీంద్రబాబు, రామారావు, శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాపూరు జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

సోమశిల: పార్టీ మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ సభ్యుడు రాపూరు వెంకటసుబ్బారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం అనంతసాగరం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంజీవ్‌నగర్‌లో పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామగ్రిని చేశారు. మండల వైస్ ఎంపీపీ అల్లంపాటి సుధాకర్‌రెడ్డి సమకూర్చిన నిధులతో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి, సచివాలయ కో–ఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ కేతా రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పాణెం శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్ మల్లినేని చంద్రశేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సాయం అందజేత

అల్లూరు: తుఫాను ప్రభావంతో పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న 15 బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ.2,500 ఆర్థిక సాయాన్ని ఆర్డీఓ శీనానాయక్ మంగళవారం అందజేశారు. ఇప్పటికే నిత్యావసరాలు అందశామన్నారు. తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు పొంగళ్లు

సంగం: మండలంలోని సిద్ధీపురంలో జరుగుతున్న పోలేరమ్మ జాతర మహోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం మహిళలు పొంగళ్లు పెట్టారు. రెండు రోజుల నుంచి జాతర మహోత్సవాలు జరుగుతున్నాయి. పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

సమష్టి భాగస్వామ్య అభివృద్ధి వేదిక ఏడీఎఫ్

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి
- విద్యార్థుల సౌలభ్యం కోసం బస్సు ఏర్పాటు
- సహకరించిన కృష్ణప్రసాద్‌రెడ్డికి అభినందనలు



ఏడీఎఫ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన బస్సును విద్యార్థులతో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

మర్రిపాడు: ఆత్మకూరు నియోజకవర్గంలో సమష్టి భాగస్వామ్య అభివృద్ధి వేదిక ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం అని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలం చాబోలులో దుత్తలూరు మోడల్ స్కూల్‌కు వెళ్లేందుకు చాబోలు, వెంకటాపురం విద్యార్థుల కోసం ఏడీఎఫ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన బస్సును ఎమ్మెల్యే మేకపాటి ప్రారంభించారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గాభివృద్ధిని కాంక్షిస్తూ వివిధ ప్రాంతాల్లో ఉండే నియోజకవర్గ వాసులను అభివృద్ధిలో భాగస్వాములుగా చేస్తూ ఏడీఎఫ్ ప్రారంభించి ఏడాది పూర్తయిందన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగావకాశాల కోసం నైపుణ్యాభివృద్ధి, రైతాంగం కోసం అవసరమైన సలహాలు, సూచనలు అందజేయడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్, సంగంలో ఐటీఐ కళాశాల నిర్మాణం, 100కు పైగా పాఠశాలల్లో డిజిటల్ క్లాస్‌రూంల ఏర్పాటు ఏడీఎఫ్ ద్వారా సాధ్యమైందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీలో అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం ఇప్పటికే గుర్తించి పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఏడీఎఫ్ ద్వారా ఇప్పటి వరకు రూ.18 కోట్ల వరకు సమకూరాయని, మార్చిలోగా రూ.40 కోట్ల సహకారం అందిపుచ్చుకుని మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. ఏడీఎఫ్ ద్వారా చేసే అభివృద్ధి పనులకు చక్కటి ఉదాహరణగా విద్యార్థుల కోసం బస్సు ఏర్పాటుకు గ్రామస్తుల సహకారమేనని, బస్సు ఏర్పాటుకు, నిర్వహణకు సహకరించిన దుగ్గిరెడ్డి కృష్ణప్రసాద్‌రెడ్డికి ఎమ్మెల్యే మేకపాటి అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ చదువుల్లో అత్యుత్తమంగా రాణించిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొర్రా సుబ్బిరెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, ఉర్లగంటి శ్రీనివాసులరెడ్డి, రవీంద్రబాబు, రామ్మోహన్, చెవుల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

జగనన్నతోనే ప్రగతి సాధ్యం



పట్టణంలోని రెండో వార్డులో పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోనే ప్రగతి సాధ్యమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణంలోని రెండో వార్డు పరిధిలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మంగళవారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా అందించే లబ్ధిని వివరించే బుక్‌లెట్‌లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచేలా, భరోసా కల్పించేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నవరత్నాల పేరుతో మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను నెరవేర్చడంతో పాటు గ్రామసచివాలయాలు, వలంటీర్లు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష, వడ్డీలేని రుణాలు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, తదితర పథకాలతో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచారని వివరించారు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి, ఉపాధి కల్పనా రంగాల్లో కూడా ప్రభుత్వం నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో కూడా ఉపాధి కల్పించే దిశగా పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు వివరించారు.

200 రోజులు పూర్తి

కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారంతో 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రెండో వార్డులో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే చేజర్ల పర్యటన

చేజర్ల: ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి 13వ తేదీ బుధవారం మండలంలో పర్యటించనున్నారని ఎమ్మెల్యే కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. మధ్యాహ్నం మండలంలోని బోడిపాడులో ఓ వివాహ కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం 4 గంటలకు తూర్పుపల్లి సచివాలయ పరిధిలోని పులనీళ్లపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వంపై మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహిస్తారన్నారు.

లీజుకు ఆర్టీసీ స్థలం

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు ఆర్టీసీ డిపో పక్కనే ఉన్న సంస్థ ఖాళీ స్థలం 15 ఏళ్ల కాల వ్యవధితో వ్యాపారాలు చేసుకునే వారికి అద్దె ప్రాతిపదికన కేటాయిస్తామని ఆత్మకూరు డీఎం కరీమున్నీసా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5,450 చదరపు గజాల స్థలం టెండర్ ద్వారా కేటాయిస్తామన్నారు. ఔత్సాహిక వ్యాపా రులు ఈ నెల 21వ తేదీ లోగా టెండర్ ఫారాలను ఏపీఎస్ ఆర్టీసీ వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని 22వ తేదీ మధ్యాహ్నం 2 గంటల్లోగా నెల్లూరు ఆర్టీసీ ఈడీ కార్యాలయంలో సమర్పించాలన్నారు. అదే రోజు మధ్యాహ్నం మూడు గంటలకు అధికారుల సమక్షంలో టెండర్లు ఓపెన్ చేస్తారన్నారు. వివరాల కోసం ఆత్మకూరు డిపో మేనేజరు సెల్ 99592 25645, ఆర్టీసీ డీఈ (సివిల్) సెల్ 91214 71259 నంబర్లలో సంప్రదించాలన్నారు.

నేడు ఐటీఐ కళాశాల ప్రారంభం

అనుమసముద్రంపేట: మండలంలోని హసనాపురంలో నూతనంగా నిర్మించిన ఐటీఐ కళాశాలను ఉదయం 10.30 గంటలకుఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి బుధవారం ప్రారంభిస్తారని ఆయన కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. పరిసర ప్రాంతాల విద్యార్థుల అభివృద్ధిని కాంక్షిస్తూ హసనాపురంలో రూ.6.76 కోట్లతో ఐటీఐ కళాశాలను నిర్మించినట్లు వివరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

ఒక టీఎంసీ నీరు విడుదల చేస్తాం

చేజర్ల: సోమశిల ప్రాజెక్ట్ దక్షిణ కాలువ ద్వారా ఆయకట్టు కింద 10,500 ఎకరాలకు 5ఎల్ వరకు ఒక టీఎంసీ నీటిని విడుదల చేస్తామని ప్రాజెక్ట్ 6వ డివిజన్ ఈఈ మల్లికార్జున తెలిపారు. చేజర్ల రైతులకు నీటి విడుదలపై మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో రైతులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటిని విడుదల చేస్తామని తెలిపారు. మరికొంత నీటి విడుదల కోసం ఉన్నతాధికారులతో మాట్లాడతానన్నారు. ఈ కార్యక్రమంలో చేజర్ల ఇరిగేషన్ డివిజన్ డీఈఈ విజయ్‌బాబు, కలువాయి డీఈఈ అంకమరావు, ఏఈ నారాయణరాజు రైతులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాకు ఏర్పాట్లు చేయండి



ఆడుదాం ఆంధ్రా క్రీడా వస్తువుల కిట్లను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ చిరంజీవి



అల్లూరు: మాట్లాడుతున్న ఆర్డీఓ శీనానాయక్



ఉదయగిరి: మాట్లాడుతున్న వెంకటయ్య

- జెడ్పీ సీఈఓ చిరంజీవి

జలదంకి: ఆడుదాం ఆంధ్రా పోటీలకు ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జెడ్పీ సీఈఓ, ఆడుదాం ఆంధ్ర ఉదయగిరి ప్రత్యేకాధికారి చిరంజీవి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బత్తిన సింగయ్య ఆధ్వర్యంలో ఆయన పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయన ఆడుదాం ఆంధ్రా పోటీల క్రీడా వస్తువుల కిట్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ప్రారంభం కానున్నాయని, పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. క్రీడా మైదానాల్లో క్రీడాకారులకు అవసరమైన తాగునీరు, భోజన వసతి తదితరాలను సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుని ఈ క్రీడోత్సవాలను నిర్వహించాలని తెలిపారు. వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కలిగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జెడ్పీ సీఈఓ చిరంజీవి తెలిపారు. కలిగిరిలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహణపై మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయం, మండల స్థాయిలో క్రీడలను నిర్వహించడానికి మైదానాలను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి. వెంకటేశ్వరరావు, ఎంఈఓ సురేష్, ఫిజికల్ డైరెక్టర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా విస్తృత ప్రచారం

- ఆర్డీఓ శీనానాయక్

అల్లూరు: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆర్డీఓ శీనానాయక్ అధికారులకు సూచనలిచ్చారు. మంగళవారం ఆయన అధికారులతో మాట్లాడుతూ 15 ఏళ్ల పైబడిన యువకులకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొనేలా అవగాహన కల్పించాలన్నారు. దీనిపై సచివాలయాల్లో ప్రచారం చేపట్టాలన్నారు. ఎంపీపీ శశిరేఖ, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ జ్యోతి, కమిషనర్ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోటీలను విజయవంతం చేయండి

కొండాపురం: మండలంలోని అన్ని సచివాలయాల్లో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా పోటీలను విజయవంతం చేయాలని జెడ్పీ సీఈఓ చిరంజీవి తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన ఆడుదాం ఆంధ్ర క్రీడా వస్తువుల కిట్లను పంచాయతీ కార్యదర్శులకు అందించారు. అనంతరం కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఎంపీడీఓ బ్రహ్మయ్య, ఏఓ శేషసాయి, ఎంఈఓ రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేద్దాం

ఉదయగిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని జిల్లా బీసీ సంక్షేమాధికారి వెంకటయ్య అన్నారు. ఆయన మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలతో సమావేశం నిర్వహించారు. ఆయనమాట్లాడుతూ ఈ క్రీడలను సమన్వయంతో నిర్వహించాలన్నారు. క్రీడా మైదానాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అనంతరం పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఈశ్వరమ్మ, ప్రత్యేకాధికారి రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఈఓపీఆర్డీ మృతి

సోమశిల: అనంతసాగరం ఈఓపీఆర్డీ ఎన్వీ సురేష్ కుమార్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. జెడ్పీటీసీ సభ్యుడు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, మండల సచివాలయ కో–ఆర్డినేటర్ అక్కలరెడి అంకిరెడ్డి, ఎంపీడీఓ ఏ మధుసూదన్‌రావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.



సురేష్‌కుమార్ (ఫైల్)

రేపు డయల్ యువర్ డీఎం

ఉదయగిరి: ఉదయగిరి ఆర్టీసీ డిపో పరిధిలో గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజరు ఎం.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలో తిరుగుతున్న బస్సు సౌకర్యాలు, లాజిస్టిక్ సేవలపై ప్రయాణికులు సూచనలు, సలహాలు అందించవచ్చన్నారు.

రేపు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు ఆర్టీసీ డిపోలో ఈ నెల 14న ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నామని డిపో మేనేజరు కరీమున్నీసా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు ప్రాంత ప్రయాణికులు, ప్రజలు తమ విలువైన సూచనలు, సలహాలు, ఫిర్యాదులను సెల్ 99592 25645 ఫోన్‌లో తెలియజేయాలని కోరారు.

ఆదుకున్న పంట నష్టపరిహారం

కావలి నియోజకవర్గం



నా పేరు చిమ్మిలి వెంకటేశ్వర్లు. నాది కావలి మండలం కొత్తపల్లి. నాకు నాలుగు ఎకరాల పొలం ఉంది. చంద్రబాబు పాలనలో 8 సార్లు పంట నష్టం జరిగింది. కానీ ఒక్కసారి కూడా నయా పైసా ఇవ్వలేదు. అదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఇప్పటికి రెండు సార్లు పంటకు నష్టం జరిగింది. రెండు సార్లు కూడా నాకు ప్రభుత్వం నుంచి పంటకు జరిగిన నష్టానికి తగినట్లు పరిహారం (ఆర్థిక సహాయం) అందింది. రెక్కల కష్టంతో సేద్యం చేసిన నాకు ప్రకృతి వైపరీత్యాలైన అకాల వర్షాలు, అధిక వర్షం, వడగళ్ల వాన, వర్షాభావం తదితర పరిస్థితులు వల్ల సాగులో ఉన్న పంట పోతే ఎంత కడుపు కోత ఉంటుందో సేద్యం.. కష్టం చేసిన నాకు తెలుసు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పంట నష్ట సహాయం అందించడమే కాదు. ఏటా పంట రుణంపై సున్నా వడ్డీ కూడా సకాలంలో ఇస్తున్నారు. చంద్రబాబు హయాంలో రైతుగా ఏనాడు రూపాయి ప్రయోజనాన్ని కానీ.. పంట నష్టపరిహారాన్ని కానీ అందుకోలేదు. ప్రతి రైతు ఏటా పంట వేసేటప్పుడు అభద్రతా భావంతోనే సాగు చేస్తున్నాడు. కానీ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఏ కష్టం వచ్చినా.. నష్టం వచ్చినా తిరిగి వస్తుందనే ధీమా ప్రతి రైతులో కనిపిస్తోంది. వ్యవసాయ భూములకు సంబంధించిన ఎన్నో సమస్యలను పరిష్కరించారు. ఇలాంటి సంతోషం చంద్రబాబు పరిపాలనలో ఏ నాడు లేదు.

– కావలి

చంద్రబాబు మోసానికి అప్పుల పాలయ్యా!

ఉదయగిరి నియోజకవర్గం





నా పేరు ఎం.మాధవరెడ్డి. మాది వరికుంటపాడు మండలం గణేశ్వరపురం. నాకు మూడెకరాల వ్యవసాయ భూమి ఉంది. 2014 ఎన్నికలకు ముందు చాకలికొండ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో రూ.లక్ష వ్యవసాయ రుణం తీసుకున్నాను. 2014 ఎన్నికల సమయంలో టీడీపీ నేత చంద్రబాబు తాను అధికారంలోకి వస్తే వ్యవసాయ పంట రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత పంట రుణాన్ని మాఫీ చేయలేదు. తర్జనభర్జనల తర్వాత ఐదు వాయిదా పద్ధతుల్లో ఏడాదికొకసారి రుణమాఫీ మొత్తాన్ని అందిస్తానని చెప్పాడు. బ్యాంకులో ఉన్న రుణాన్ని సకాలంలో తీర్చనందుకు కాలపరిమితి దాటిపోవడంతో పెనాల్టీ వడ్డీలు పడ్డాయి. బ్యాంక్ అప్పు తీర్చేందుకు అనేక ఇబ్బందులు పడ్డాడు. రుణమాఫీ డబ్బులు ఏడాదికి రూ.10 వేలు చొప్పున రెండు వాయిదాలు మాత్రమే ఇచ్చారు. టీడీపీ నాలుగేళ్లలో వర్షాలు లేక పంటలు పండక, తీసుకున్న అప్పులు తీర్చలేక నానా అవస్థలు పడ్డాము. 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయపరంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో మంచి నిర్ణయాలు తీసుకున్నారు. వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతుకు ఏడాదికి రూ.13,500 చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు. దీంతో వ్యవసాయానికి పెట్టుబడిగా ఉపయోగపడుతోంది. బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలు సకాలంలో చెల్లిస్తే వడ్డీ ఈ ప్రభుత్వం తిరిగి చెల్లిస్తోంది. రైతుభరోసా కేంద్రాల ద్వారా మా ఊర్లోనే వ్యవసాయానికి ఉపయోగించే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, వ్యవసాయ యంత్ర పరికరాలు సబ్సిడీతో అందిస్తున్నారు. ఈ ప్రభుత్వం రైతులకు చేసిన మేలు మరువలేనిది. ఇరవై ఏళ్ల క్రితం ఇచ్చిన డీ–ఫారం పట్టాలను 22–ఏ జాబితా నుంచి తొలగించి పూర్తి హక్కులు కల్పించడంతో అవసరాల నిమిత్తం ఈ భూములు అమ్ముకునే అవకాశం లభించింది. గత టీడీపీ ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనగా, ఈ ప్రభుత్వంలో వ్యవసాయం పండగలా మారింది. వర్షాలు పుష్కలంగా పడి పంటలు పండి ఆర్థికంగా నిలదొక్కుకున్నాం.

– ఉదయగిరి

పొదుపు రుణం పూర్తిగా మాఫీ

ఆత్మకూరు నియోజకవర్గం



నా పేరు ఇండ్ల రాజేశ్వరి. మాది సంగం గిరిజనకాలనీ. నేను ధనలక్ష్మి పొదుపు గ్రూపులో సభ్యురాలిని. ఈ గ్రూపు ద్వారా ప్రతి నెలా పొదుపు, రుణ కంతులు కట్టేవాళ్లం. అప్పట్లో (2019) మా గ్రూపునకు రూ.10.50 లక్షలు పొదుపు రుణం మంజూరైంది. ఒక్కొక్కరు రూ.లక్షకుపైగా పొదుపు రుణం తీసుకున్నాం. అప్పట్లో జగనన్న ఎన్నికలు జరిగిన తేదీ నాటికి బ్యాంకులో ఉండే పొదుపు రుణాన్ని నాలుగు విడతలుగా ఇస్తానని జగనన్న ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఆ విధంగానే మాకు నాలుగు విడతలుగా పొదుపు రుణం మా ఖాతాల్లోకి జమ అయింది. తీసుకున్న రుణం మొత్తం (రూ.1,05,216) మాకు రావడంతో ట్రాక్టర్ కొనుగోలు చేసి బాడుగులకు, వ్యవసాయ పనులకు ఉపయోగిస్తుండడంతో మా ఆర్థిక పరిస్థితి బాగుంది. 2014 ఎన్నికల ముందు చంద్రబాబు పొదుపు రుణాలు పూర్తిగా మాఫీ చేస్తానని చెప్పి మమ్మల్ని అప్పులు పాల్జేశారు. రుణమాఫీ చేస్తానని రుణాలు ఎవరూ బ్యాంక్‌లకు కట్టొద్దని చెప్పడంతో మేమెవరం కట్టలేదు. రుణమాఫీ చేయకుండా పసుపు, కుంకుమ పేరుతో రూ.10 వేల మూడు విడతల్లో ఇచ్చి చేతులు దులుపుకున్నాడు. దీంతో మాపై వడ్డీలకు వడ్డీలు పడి అప్పులు కట్టేందుకు కొత్తగా అప్పులు చేయాల్సి వచ్చింది. చంద్రబాబు పరిపాలనలో మేము బాగుపడింది లేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చినప్పటి నుంచి మా కుటుంబం ఎంతో వృద్ధిలోకి వచ్చింది.

– ఆత్మకూరు

ఉర్దూ భాషాభివృద్ధికి కృషి

- డిప్యూటీ డీఈఓ ఖాజామొహిద్దీన్



అశ్వనీపురం ఉర్దూ పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న ఖాజా మొహిద్దీన్

ఆత్మకూరు: ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో ప్రాథమిక దశ నుంచే విద్యార్థుల్లో ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి (డిప్యూటీ డీఈఓ) షేక్ ఖాజామొహిద్దీన్ అన్నారు. పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లి ఉర్దూ పాఠశాలలో మంగళవారం ఆయన తనిఖీలు చేశారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో బోధన, భోజన సదుపాయం, తదితర వాటిపై అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మైనార్టీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని, అందులో భాగంగా ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి నాడు–నేడు పథకం ద్వారా నిధులు మంజూరు చేసిందన్నారు. విద్యార్థుల వర్క్ బుక్‌లు, ఎప్పటికప్పుడు పూర్తి చేసి కరెక్షన్ చేయాలని, షెడ్యూల్ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని, లెసన్ ప్లాన్‌లు, టీచింగ్ డైరీలు సక్రమంగా నిర్వహించాలన్నారు.

ఉర్దూ పాఠశాలల తనిఖీ

ఆత్మకూరురూరల్: మండలంలోని అశ్వనీపురం, మహిమలూరు ఉర్దూ పాఠశాలలను జిల్లా ఉర్దూ విభాగం డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఖాజా మొహిద్దీన్ మంగళవారం తనిఖీ చేశారు. పాఠ్యాంశాల బోధన, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు, తదితర అంశాలపై ఉపాధ్యాయులు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠ్య ప్రణాళికలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదర్‌బాషా, రఫీ, ఉపాధ్యాయులు షఫీ, తదితరులు పాల్గొన్నారు.

వరి నాట్లు వేయొద్దు

జలదంకి: మండలంలో రైతులు ప్రస్తుతం వరి సాగుకు వరినాట్లు వేయొద్దని వింజమూరు ఏడీఏ ఎస్.రామిరెడ్డి, ఏఓ శైలజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ప్రధానంగా వరి సాగు బెజవాడ పాపిరెడ్డి కాలువ కింద సాగు చేస్తారని తెలిపారు. అయితే ఇప్పటి వరకు ఈ ప్రాంతానికి నీటి పారుదల అధికారులు నీటి పారుదల అందించలేదు. కొంతమంది రైతులు నీరిస్తారనే ఆశతో నారుమడులు సిద్ధం చేసుకుంటున్నారన్నారు.